ISO 9001:2015 BUREAU VERITAS Certification

ANAB ACCREDITED

MOLD-TEK Technologies Limited

Date: 15th January, 2019

| | |
|---|---|
| To,<br>The Manager,<br>Department of Corporate Services,<br>BSE Ltd.,<br>Phiroze Jeejeebhoy Towers,<br>Dalal Street, Fort,<br>Mumbai-400001.<br>Scrip Code : 526263 | To,<br>The Manager,<br>National Stock Exchange of India Limited,<br>Exchange Plaza, Bandra Kurla Complex,<br>Bandra (E),<br>Mumbai-400051.<br>Ref: MOLDTECH - EQ |

Dear Sir,

**Sub: Intimation of Board Meeting - Reg.**

We wish to inform you that a meeting of Board of Directors of the Company will be held on **Thursday, 24th January, 2019** at the registered office of the company at D No. 8-2-293/82/A/700, Road No.36, Jubilee Hills, Hyderabad - 500033, Telangana, India to consider and take on record the following matters:

1. To consider, approve and take on record Un-audited Standalone and consolidated financial results of the Company for the quarter ended on 31st December, 2018.

In this regard, as per the provisions of Securities and Exchange Board of India (Prohibition of Insider Trading) Regulations, 2015 and Code of Conduct for Insider Trading adopted by the Company, the trading window for dealing in the securities of the Company by the insiders will remain closed from 16th January, 2019 to 26th January, 2019 (both inclusive).

This is for your kind information and records.

Thanking you,

**For Mold-Tek Technologies Limited,**

Mold-Tek Technologies Ltd. Hyderabad

**Bharat Reddy T**
**Company Secretary**

Corporate Office :
Plot # 700, Road No. 36, Jubilee Hills, Hyderabad - 500 033, Telangana, INDIA.
Phone : +91-40-40300300/01/02/03/04, Fax : +91-40-40300328, E-mai l: ir@moldtekindia.com
Website : www.moldtekindia.com CIN No: L25200TG1985PLC005631

# MOLD-TEK TECHNOLOGIES LIMITED

CIN: L25200TG1985PLC005631
Regd. Off: 8-2-293/82/A/700, Road No 36, Jubilee Hills, Hyderabad-500033, T.S. India.
Ph No: 040-40300300, Fax No:040-40300328.
Email: cstech@moldtekindia.com, Website: www.moldtekgroup.com

## NOTICE

Notice is hereby given pursuant to Regulation 47 read with Regulation 29 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, that a Meeting of the Board of Directors of the Company will be held on **Thursday the 24th day of January, 2019** at the registered office of the Company situated at Plot No. 700, Jubilee Hills, Road No. 36, Hyderabad - 500033, Telangana, India, to consider approve and take on record Un-Audited Standalone and Consolidated Financial Results of the Company for the Quarter ended on 31st December, 2018.

The information contained in this notice is also available on the Company's website at www.moldtekgroup.com and the website of Stock Exchanges where the Company's shares are listed i.e. BSE Limited (www.bseindia.com) and the National Stock Exchange of India Limited. (www.nseindia.com)

For **Mold-Tek Technologies Limited**
**Sd/-**
**(Bharat Reddy T)**
Company Secretary

Date: 15.01.2019
Place: Hyderabad

## కమ్యూనిస్టు కురువృద్ధుడు కెఎల్ మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్

కమ్యూనిస్టు కురువృద్ధుడు, తెలంగాణ సాయుధపోరాట యోధుడు కాకి లక్ష్మారెడ్డి (కేఎల్) బుధవారం ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. 1930వ సంవత్సరంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆత్మకూర్ మండలం రావిప హాడ్ గ్రామంలో జన్మించారు. 18 ఏండ్ల వయస్సులోనే తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కేఎల్ తన 91 ఏండ్ల పాటు సుదీర్ఘ కాలం జీవిత చరమాంకం వరకు కమ్యూనిస్టుగానే జీవించారు. 1969లో మిర్యాలగూడ పార్లమెంట్ స్థానానికి పోటీ చేశారు. 2000 సంవత్సరంలో కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి నుంచి జనశక్తి పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేశారు.



ప్రమాణ స్వీకారం

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ప్రొటెం స్పీకర్ ముంతాజ్ అహ్మద్ ఖాన్ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. రాజ్ భవన్‌లో గవర్నర్ నరసింహన్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. సీఎం కెసిఆర్‌తో సహ టీఆర్ఎస్, ఎంఐఎం నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



గన్‌పార్క్

నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సీఎం కెసిఆర్‌తో పాటు పలువురు అధికారులు గన్‌పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించనున్నారు. ఈ నేపథ్యంలో గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపాన్ని పూలతో అలంకరించారు.

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- తొలి రోజు ఎమ్మెల్యేల ప్రమాణం
- 18న స్పీకర్ ఎన్నిక
- 19న గవర్నర్ ప్రసంగం
- 20 వరకు సభ కొనసాగింపు



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అసెంబ్లీ సమావేశాలు గురువారం ప్రారంభం కానున్నాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత రెండవ శాసనసభ మొదటి సెషన్ నేడు ఉదయం 11.15 ప్రారంభమవుతుంది. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులతో ప్రొటెం స్పీకర్ ముంతాజ్‌ఖాన్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. దీని తర్వాత స్పీకర్ ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్ విడుదలవుతుంది. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభించి స్పీకర్‌ను ఎన్నుకుంటారు. అనంతరం స్పీకర్ ఎన్నికపై ప్రకటన వెలువడుతుంది. కొత్తగా ఎన్నికైన స్పీకర్‌ను అన్ని పార్టీల నేతలు కలిసి స్పీకర్ స్థానంలో కూర్చోబడతారు. ఆ తర్వాత స్పీకర్‌కు అసెంబ్లీలో సభానాయకుడు, ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుతోపాటు ప్రధాన ప్రతిపక్ష నేత, ఇతర పక్షాల నేతలు, శాససభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తారు. అనంతరం కొత్త స్పీకర్ అధ్యక్షతన సభా కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి. ఆ తర్వాత బీఏసీ సమావేశం నిర్వహించి.. గవర్నర్ ప్రసంగంపై నిర్ణయం తీసుకుంటారు. 19న ఉభయ సభలనుద్దేశించి ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ ప్రసంగిస్తారు. 20న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదిస్తారు.

**సమావేశాలకు అసెంబ్లీ ముస్తాబు**

కొత్తగా కొలువుదీరనున్న శాసనసభా సమావేశాలకు అసెంబ్లీ ముస్తాబైంది. అసెంబ్లీ భవనానికి మొత్తం రంగులు వేసి ముస్తాబు చేశారు. భవనం చుట్టు రంగు రంగుల కలర్ లైటింగ్ ఏర్పాటు చేశారు. దీంతో పాత భవనానికి కొత్త కళ వచ్చింది. అక్కడక్కడ మరమ్మతులు చేయించి టైయిల్స్ వేశారు. ముఖ్యంగా అసెంబ్లీ లాబీల్లోనూ, మంత్రుల చాంబర్లోనూ పాల్‌సీలింగ్ చేయించారు. కొత్త పర్నీచర్ వేయించారు. వాటర్ కూలర్, ఏసీలు, ఫ్యాన్లు అన్ని చోట్ల ఏర్పాటు చేశారు. అసెంబ్లీ భవనానికి గార్డెనింగ్ చేయడంతో మరింత శోభాయనంగా తయారైంది. ల్యాండ్ స్కేపింగ్ చేయడంతో పాటు రకరకాల పూల మొక్కలను నాటారు. అసెంబ్లీలోని లాబీల్లో పూల కుండీలతో అలకరించారు. అందులో వెరైటీ పూలు ఉండటంతో ఎంత ఆకర్షణీయంగా కనిపిస్తున్నది. సీఎం, స్పీకర్ వెళ్లే ద్వారం వద్ద గార్డెనింగ్ చూపరు లను విశేషంగా ఆకర్షిస్తున్నది. మీడియాపాయింట్ వద్ద సకల సౌకర్యాలు కల్పించారు. గతంలో కూర్చీలు ఉండేవి కావు పాత్రికేయులు కూర్చొవడానికి వీలుగా పక్కా ఏర్పాట్లు చేశారు.

**మీడియాపై ఆంక్షలు**

కొత్తగా కొలువుదీరనున్న శాసనసభ సమావేశాల కవరేజీకి మీడియాపై ఆంక్షలు అమలు చేస్తున్నది. అందుకు 14 నిబంధనలు పాటించాలని అసెంబ్లీ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు.

అసెంబ్లీ అంతర్భాగంతోపాటు ఆవరణాన్ని సీసీ కెమెరాలతో పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశారు. మీడియా కవరేజీని మూడు భాగాలు విభజించింది. లాబీ, గ్యాలరీ, మీడియాపాయింట్ వద్ద కవరేజీకి అనుమతిచ్చింది. ఇవన్నీ గతంలో ఉన్నా...ఈసారి పక్కాగా అమలు చేస్తున్నది. ఏ ప్రాంతంలో కవరేజీ కోసం పాసులకు అను మతి ఇచ్చారో, అక్కడే పరిమితం కావాలని సూచించింది. లాబీల్లో ఉన్న వారికి మాత్రమే అంతంటా తిరిగేందుకు అవ కాశం ఉన్నది. మీడియాపై తాము ఆంక్షలు విధించలేదని, గతంలో ఉన్న వాటినే అమలు చేస్తున్నట్టు అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు తెలిపారు.

### స్పీకర్ అభ్యర్థి ఎన్నిక కోసం

# పలువురితో సీఎం సంప్రదింపులు

- ఉత్తమ్, లక్ష్మణ్, అసదుద్దీన్‌కు ఫోన్లు

ప్రజాశక్తి - హైదరాబాద్

అసెంబ్లీ స్పీకర్ పదవిని ఏకగ్రీవం చేసేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిపక్షపార్టీలకు విజ్ఞప్తి చేశారు. పీసీసీ అధ్యక్షులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ, బీజేపీ అధ్యక్షులు లక్ష్మణ్‌తో బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి ఫోన్లో మాట్లాడారు. స్పీకర్‌ను ఎన్నుకోవడానికి ప్రతిపాదించారు. సీఎం ప్రతిపాదనకు ఎంఐఎం, బీజేపీ నేఈతలు వెంటనే అంగీకరించారు. పార్టీలో చర్చించి గురువారం ఉదయం తమ నిర్ణయం ప్రకటిస్తామని పీసీసీ అధ్యక్షులు తెలియజేసినట్టు ప్రగతిభవన్ వర్గాలు తెలియజేశాయి. తెలంగాణ రాష్ట్ర రెండో శాసనసభాపతి ఎవరనే ఉత్కంఠ కొనసాగుతున్నది. స్పీకర్ అభ్యర్థి ఎంపిక కోసం ఆయా కోణాల్లో విశ్లేషించిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు బుధవారం అభ్యర్థిని ఖరారు చేసే అవకాశాలున్నాయి. సీనియారిటీ, సభ నిర్వహణ సామర్థ్యం, సామాజిక వర్గాల కోణాల్లో కసరత్తు జరిగింది. దాదాపు అరడజను మంది పేర్లు పరిశీలనకు వచ్చాయి. పోచారం శ్రీనివా సరెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి, ఈటల రాజేందర్‌లలో ఒకరికి సభాపతి పీఠం దక్కే అవకాశం కనిపిస్తోంది. అయితే స్పీకర్ కన్నా మంత్రివర్గంలో ఉండేందుకు నేతలు మొగ్గు చూపుతున్నారు. శాసనసభాపతిగా చేస్తే .. మళ్లీ గెలవరన్న ప్రచారం కూడా ఉంది. ఈనేపథ్యంలో పోచారం శ్రీనివాసరెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి, ఈటల రాజేందర్ తదితర నేతలను పిలిచి కేసీఆర్ స్వయంగా మాట్లాడారు. స్పీకర్ అభ్యర్థిని బుధవారం రాత్రి లేదా గురువారం ఉదయం ప్రకటించే అవకాశముంది.

## వేయిస్తంభాల ఆలయంలో ఘనంగా గుడి సంబురాలు



ప్రజాశక్తి - హైదరాబాద్

హన్మకొండలోని చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో ఇవాళ గుడి సంబురాలు కనులపండువగా జరిగాయి. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారులు పాపారావు, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాంచందర్ నాయక్, వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎస్సార్ విద్యాసంస్థల ఛైర్మన్ వరదారెడ్డి, కుడా ఛైర్మన్ మర్రి యాదవరెడ్డి, వేయిస్తంభాల గుడి ప్రధానార్చకులు గంగు ఉపేంద్రశర్మ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నృత్య ప్రదర్శన ద్వారా అందరినీ ఆకట్టుకునేలా ప్రముఖ నృత్య కళాకారిణి దీపికారెడ్డి వారి బృందం నిర్వహించింది. ఈ సందర్భంగా దీపికారెడ్డి మాట్లాడుతూ నాట్యరాజ వేయిస్తం భాల గుడి శివాలయం ప్రాంగణంలో నాట్యం చేయడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ.. కళాకారిణి దీపికారెడ్డి తెలంగాణ సంస్కృతిని తన కళానృత్య ప్రదర్శన ద్వారా తెలియజేశారన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కళావైభవాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపించారన్నారు. వరంగల్ చరిత్రను ప్రపంచానికి తెలియజేయాలన్నారు. భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం గుడి సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## యువకుడి దారుణ హత్య

- స్నేహితుల మధ్య గొడవే కారణం..



పత్రి సాయి (22)

ప్రజాశక్తి - హైదరాబాద్

చిన్ననాటి నుంచి కలిసి తిరిగిన స్నేహితులే ఓ యువకుడి గొంతుకోసి దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చింతల్‌ఠాణా - చీర్లవంచగుట్టలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేములవాడ పట్టణానికి చెందిన పత్రి సాయి(22) రాజన్న గుడి వద్ద పురోహిత్యం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి కవి రాజు, పొట్టి నాగరాజు, అజయ్, నగేష్, భార్గవ్, కృష్ణ, మణి స్నేహితులు ఉన్నారు. వారంతా నిత్యం కలిసి ఉండేవారు. అయితే, ఇటీవల వారి మధ్య మనస్పర్థలు మొదల య్యాయి. అది కాస్త గొడవకు దారితీసింది. ఈ గొడవకు కారణం పత్రిసాయినే అని స్నేహితులు అనుమానించారు. మంగళవారం సాయంత్రం స్నేహితులతో కలిసి బయటకి వెళ్తున్నానని తన తండ్రికి చెప్పి వెళ్లిన సాయి చీర్లవంచ- చింతల్‌గుట్టల్లో హత్యకు గురయ్యాడు. బుధవారం ఉదయం మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిరిసిల్ల వేములవాడ డీఎస్పీ వెంకటరమణ పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్‌లను తెప్పించి వివరాలను సేకరించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులు పరారీలో ఉన్నారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని డీఎస్పీ తెలిపారు.

## సరిహద్దులో చెలరేగిన పందెం కోళ్లు

ప్రజాశక్తి - హైదరాబాద్

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమ, మంగళ, బుధవారాల్లో రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో జోరుగా కోడి పందేలు జరిగాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి వందలాది మంది కోడి పందేలు తిలకించేందుకు ఆంధ్రాకు తరలివెళ్లారు. ఏపీలోని వేలేరుపాడు మండలంలోని రెడ్డిగూడెం, కుక్కునూరు మండలంలోని దాచారం గ్రామాల్లో జరిగిన కోడి పందేలకు అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లారు.

అదే విధంగా దేవులపల్లి, శ్రీనివాసపురం, జంగారెడ్డిగూడెం, చిన్నతిరుపతి, సీతానగరం, ఉండీ, భీమవరం, తాడేపల్లిగూడెం, కామయ్యాపాలెం, రాసన్నగూడెం, రెడ్డిగణపవరం, కలచెరువు, దూపచర్ల, పత్తెపురం, భీబడోలు, రాళ్ళకుంట, వెంకటాపురం, జీలుగుమిల్లి, తాటాకులగూడెం, బొర్రంపాలెం, అప్పలరాజుగూడెం, తిరుమలదేవిపేట, మద్యఅన్నపువారిగూడెం, టీ నర్సాపురం, మక్కినవారిగూడెం, బుట్టాయగూడెం, పట్టెనపాలెం తదితర రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లోనూ జోరుగా కోడిపందేలు జరిగాయి. పందెం రాయుళ్లే కాక సాధారణ ప్రజానీకం కూడా పందేలను చూడటానికి భారీగా తరలివెళ్లారు. ఒక్కో పందేనికి వెయ్యి రూపాయల నుంచి రూ.10 లక్షల వరకూ పందెం కాసినట్లు తెలిసింది.

## రేపు అమరజ్యోతి ర్యాలీ

ప్రజాశక్తి - హైదరాబాద్

అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపతి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో రసూల్‌పుర నుంచి ఎన్టీఆర్ ఘాట్ వరకు అమరజ్యోతి ర్యాలీ నిర్వహించనున్నట్టు టీటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.బుచ్చిలింగం తెలిపారు. ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఎన్టీఆర్ 23వ వర్ధంతి సందర్భంగా జరుగనున్న ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రమణ, ఎమ్మెల్యే, సినీహీరో నందమూరి బాలకృష్ణలను ఆహ్వానించామని తెలిపారు. ఈ ర్యాలీలో ఎన్టీఆర్, బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

**18న ఇరు రాష్ట్రాల్లో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్**

ఎన్టీఆర్ 23వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో 140 నియోజకవర్గ కేంద్రాల్లో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌ను 18న నిర్వహించనున్నట్టు ఎన్టీఆర్ ట్రస్ట్ ట్రస్టీ నారాభువనేశ్వరి, ముఖ్య కార్యనిర్వహణాధికారి టి.విష్ణువర్ధన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవ్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్‌తోపాటు రెడ్‌క్రాస్, రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్, గవర్నమెంట్ మరియు ఇంతర బ్లడ్ బ్యాంకులు పాల్గొంటాయని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి

- ఒకే కుటుంబంలో ముగ్గురు
- పండుగకెళ్లి వస్తుండగా ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్

పండుగ పూట రోడ్డు ప్రమాదాలు రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపాయి. పండుగకు స్వగ్రామానికి వెళ్లి తిరిగొస్తుండగా కారు బోల్తాపడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరోచోట రోడ్డుపై పడిన పతంగిని తీసుకోవడానికెళ్లిన బాలున్ని కారు ఢీకొనడంతో చనిపోయాడు. ఈ రెండు ఘటనలు సూర్యాపేట, కామారెడ్డి జిల్లాల్లో జరిగాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..


హైదరాబాద్ నగరం ఈసీ చర్లపల్లికి చెందిన రావి మురళీకృష్ణ(45) భార్య కవిత(38), కుమార్తె తనుషా(16), కుమారుడు యూనిత్(8)తో కలిసి సంక్రాంతి పండుగకు కవిత తల్లిగారి ఊరు కృష్ణా జిల్లా నూజివీడు మండలం పోతిరెడ్డిపాలేనికి వెళ్లారు. అనంతరం తిరిగి బుధవారం హైదరాబాద్ వస్తుండగా, సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కొమరబండ గ్రామ శివారులో జాతీయ రహదారిపై వారి కారు ముందు టైరు పేలడంతో ఎదురుగా ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో కారు పల్టీ కొట్టి కుడి వైపుగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపునకు వెళ్తున్న రెండు కార్లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మురళీకృష్ణ, కవిత, తనుషా అక్కడికక్కడే మృతిచెందారు. యూనిత్‌కు చెయ్యి విరగడంతో పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. మూడు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. రెండు కార్లలోని ఐదుగురికి గాయాలు కావడంతో వారిని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ఎస్పీ రావిరాల వెంకటేశ్వర్లు పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్ఐ దశరథ తెలిపారు.

**ప్రాణం తీసిన పతంగి**

దారం తెగిపోయిన గాలిపటాన్ని పట్టుకోడానికి రోడ్డుపైకి వచ్చిన బాలున్ని కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. ఎస్ఐ నరేశ్ వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన పాలబోయిన ధర్మప్ప (10) గాలిపటాన్ని ఎగురవేశాడు. ఈ క్రమంలో గాలిపటం దారం తెగిపోయి రోడ్డుపైకి వచ్చింది. దాని కోసం బాలుడు 44వ జాతీయ రహదారిపైకి వచ్చాడు. ఈ క్రమంలో నిజామాబాద్ నుంచి కామారెడ్డి వెళ్తున్న కారు వేగంగా వచ్చి బాలున్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియాస్పత్రికి తరలించారు.

## ప్రేమ వ్యవహారంలో ఇద్దరి ఆత్మహత్య

- పెళ్లికి నిరాకరించారని యువతి
- పరువు పోయిందని యువకుని తండ్రి..
- పండుగ వేళ విషాదం



మృతి చెందిన రాజు



సింధూజ

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రేమ వ్యవహారం ఇద్దరి ప్రాణం తీసింది. పెండ్లికి పెద్దలు నిరాకరించారని యువతి మృతదేహాన్ని తమ ఇంటి ముందు పెట్టడంతో పరువు పోయిందని యువకుని తండ్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన జయశంకర్ జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలో మంగళవారం జరిగింది.

పాలంపేట గ్రామానికి చెందిన బోడ సుమలత- సంజీవయ్య దంపతుల పెద్ద కుమార్తె సింధూజ మండల కేంద్రంలోని ఓ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతోంది. కొండ బత్తుల రాజు-రమ దంపతుల కుమార్తె ప్రవళిక కూడా ఇంటర్ చదువుతోంది. ప్రవళిక సోదరుడు రమేష్ చెల్లెలి కోసం కళాశాలకు వస్తూ పోతూ ఉండేవాడు. ఈ క్రమంలో ఇద్దరిదీ ఒకే గ్రామం కావడంతో రమేష్‌కు సింధూతో పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమగా మారింది. సంక్రాంతి సెలవుల్లో సింధూజ గ్రామానికి వచ్చింది. ప్రేమ విషయం రమేష్ ఇంట్లో తెలిసి పెండ్లికి నిరాకరించారు. సింధూజ ఎస్సీ సామాజికి తరగతికి చెందగా, రమేష్ బీసీ సామాజిక తరగతికి చెందిన వాడు. పెద్దలు పెద్దలు పెండ్లికి నిరాకరించడంతో సోమవారం రాత్రి సింధూజ పురుగుల మందు తాగింది. దీంతో బంధువులు సింధూజ మృతదేహాన్ని రమేష్ ఇంటి ఎదుట ఉంచి ఆందోళనకు దిగారు. ఎస్ఐ భూక్యా నరహరి ములుగు సీఐకి సమాచారం అందించడంతో ఆయన గ్రామానికి చేరుకున్నారు. సింధూజ బంధువులకు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. అయితే తన ఇంటి ముందు మృతదేహాన్ని పెట్టి తన పరువు తీశారని మనస్తాపానికి గురైన రమేష్ తండ్రి రాజు మంగళవారం పురుగుల మందు తాగాడు. చుట్టుపక్కల వారు గమనించి ములుగు ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యలో మృతిచెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెంకటాపూర్ ఎస్ఐ తెలిపారు.

## నేటి నుంచి నర్సరీ మేళా

ప్రజాశక్తి - హైదరాబాద్

తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఈవెంట్స్ ఆర్గనైజర్స్, ఉద్యాన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 6వ అఖిల భారత ఉద్యాన, వ్యవసాయ 'నర్సరీ మేళా-2019'ని ఈ నెల 17 నుంచి 21వరకు నిర్వహించనున్నాయి. నెక్లెస్‌రోడ్ పీపుల్స్ ప్లాజా వేదికగా సాగర తీరంలో సువిశాల విస్తీర్ణంలో దేశం నలుమూలు పూణ, బెంగళూరు, ఢిల్లీ, రాజమండ్రి, కడియం, హైదరాబాద్, కళింగపున్, కోల్‌కతా తదితర ప్రాంతాల నుంచి 80కి పైగా కంపెనీలు, సంస్థలు తమ స్టాళ్లు ఏర్పాటు చేయనున్నాయి. దేశవ్యాప్తంగా ఉద్యాన రంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పుల నేపథ్యంలో విభిన్నమైన పూల మొక్కలు, సేంద్రీయ విత్తనాలు, ఇతర రకాలు మొక్కలతోపాటు వ్యవసాయ, ఉద్యాన నర్సరీ, ఉత్పత్తులు ప్రదర్శించనున్నారు. నగర సేద్యం కొత్త పుంతలు తొక్కుతున్న వేళ... ల్యాండ్ స్కేప్ - దూరంలో కంటికి కనిపించే ప్రకతి దశ్యం, ఊర్ధ్వ సాగు - నిలుపు సేద్యం, టెర్రస్ గార్డెనింగ్ వంటి విధానాలకు సంబంధించి ఆధునిక విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాలు, పరికరాలు, పనిముట్లు ప్రదర్శన, విక్రయం చేపట్టనున్నారు. టెర్రస్ గార్డెనింగ్, నిలువు తోట ప్రేమికులను ప్రోత్సహించేందుకు మొక్కల భారీ సేకరణ కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలువనుంది. పూల మొక్కలు, ఇండోర్, అవుట్ డోర్, కాక్టస్, సుక్కులెంట్, ఔషధ మొక్కలు, బొన్సాయ్, వివిధ రకాల గడ్డలు, విత్తనాలు ఈ మేళాలో ప్రదర్శించనున్నట్టు తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఈవెంట్స్ ఆర్గనైజర్స్ ఛైర్మన్ ఖలీద్ అహ్మద్ వెల్లడించారు. పీపుల్స్ ప్లాజా వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. సందర్శనకొచ్చే తెలుగు రాష్ట్రాల రైతులే కాకుండా హైదరాబాద్ జంట నగరవాసుల సౌకర్యార్థం సేంద్రీయ ఆహారం కూడా అందుబాటులో పెడుతున్నట్టు ఆయన చెప్పారు. ఏయేటికాయేడు పెరిగిపోతున్న ఊష్ణతాపం తగ్గించేందుకు పర్యావరణహితం దష్ట్యా... ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవడం ద్వారా పట్టణ, నగరాల్లో పచ్చదనం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

## జిపి రెండోవిడత నామినేషన్లు పూర్తి

- పరిశీలన తర్వాత మిగిలింది 20,575 సర్పంచ్ అభ్యర్థులు

ప్రజాశక్తి - హైదరాబాద్

గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ల ప్రక్రియ బుధవారం ముగిసింది. పరిశీలన అనంతరం 4132 స్థానాల్లో 20,575 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో మిగిలారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఎంత మంది పోటీలో ఉండనున్నది తేలనున్నది. నామినేషన్లు వేయకపోవడం, ఫారాలను సరిగ్గా నింపకపోవటం వల్ల మూడు గ్రామ పంచాయతీల్లో ఒక్క అభ్యర్థి నామినేషన్ కూడా మిగలలేదు. 4312 పంచాయతీలల్లో 36,602 వార్డులకు గానూ 36362 వార్డులకే నామినేషన్లు దాఖలయ్యాయి. ఆ స్థానాల్లో 86,855 అభ్యర్థులు పోటీలో మిగిలారు. ఉపసంహరణ తర్వాత ఎంత మంది బరిలో ఉండేది తేలనున్నది.

## వైపని కార్మికుల కూలి పెంచాలి

- జౌళి శాఖ ఎడికి సమ్మె నోటీస్
- వైపని వర్కర్స్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఒగ్గు గణేష్

ప్రజాశక్తి - హైదరాబాద్

వైపని కార్మికుల కూలి పెంచాలని కోరుతూ వైపని వర్కర్స్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఒగ్గు గణేష్ జౌళిశాఖ ఏడీని కోరారు. ఈ మేరకు ఆయనకు బుధవారం సమ్మె నోటీసు ఇచ్చారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ.. వైపని కార్మికుల కూలి ఒప్పందం గడువు ఈనెల 13న ముగిసిందన్నారు. ప్రస్తుతం పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను దృష్టిలో ఉంచుకొని కూలి పెంచాలని కోరారు. వచ్చే నెల 3లోపు కూలి పెంచని పక్షంలో నిరవదిక సమ్మె చేయనున్నట్టు స్పష్టం చేశారు. 5భీములు నింపితే కనీస వేతనం రూ.700 ఉండేలా చూడాలన్నారు. టెక్సో దోతార్ వెయ్యి పోగులకు ప్రస్తుతం కూలి రూ.56 ఇస్తున్నారనీ, దాన్ని రూ.80కి పెంచాలనీ డిమాండ్ చేశారు. టెక్సో చెపోడీ వెయ్యి పోగులకు ప్రస్తుతం రూ.70, కాటన్ వెయ్యి పోగులకు రూ.65 ఇస్తున్నారనీ, దాన్ని రూ.90కి పెంచాలనీ కోరారు. ప్రభుత్వ ఆర్డర్‌కు సంబంధించిన టెక్సోలో వచ్చినా వెయ్యి పోగులకు రూ.170 ఇచ్చేలా చూడాలని, దీనికి యాజమానులు సహకరించాలన్నారు. ఈ రేటు 12 టాకాల వరకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. 12 దాటితే అదనంగా టాకాకు రూ.20 తీసుకుంటామన్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అడెపు సంపత్, గౌరవాధ్యక్షుడు మూషం శంకర్, గంగాధర్, ఒడ్డల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**మోల్డ్-టెక్ టెక్నాలజీస్ లిమిటెడ్**

సిఐఎన్: L25200TG1985PLC005631

నమోదిత కార్యాలయం: 8-2-293/82/ఎ/700, రోడ్ నం.36, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, టి.ఎస్. ఇండియా, ఫోన్ నం: 040-40300300, ఫ్యాక్స్ నం: 040-40300328.

ఇమెయిల్: cstech@moldtekindia.com, వెబ్‌సైట్: www.moldtekgroup.com

**నోటీసు**

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్ 2015 యొక్క రెగ్యులేషన్ 29తో చదువుతూ రెగ్యులేషన్ 47కు అనుగుణంగా కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం **గురువారం, జనవరి 24వ రోజు, 2019**న రిజిస్టర్డ్ కార్యాలయం ప్లాట్ నం.700, జూబ్లీహిల్స్, రోడ్ నం.36, హైదరాబాద్-500033, తెలంగాణ, ఇండియా వద్ద నిర్వహించబడును, ఇతర విషయాలలో, డిసెంబర్ 31, 2018 నాటికి ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌కాని స్వతంత్రంగా మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాలు పరిగణించి అమోదిస్తూ మరియు రికార్డ్‌గా తీసుకోవడం జరిగింది.

కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.moldtekgroup.com లో ఈ నోటీసులో కలిగిన సమాచారం అందుబాటులో ఉంటుంది మరియు కంపెనీ యొక్క షేర్ల జాబితా స్టాక్ ఎక్చేంజ్‌ల వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ ఆఫ్ ఇండియా (www.nseindia.com) లో కూడా ఉంటుంది.

తేది: 15.01.2019
ప్రదేశం: హైదరాబాద్

మోల్డ్-టెక్ టెక్నాలజీస్ లిమిటెడ్
సం/-
(భరత్ రెడ్డి టి)
కంపెనీ సెక్రటరీ